19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం 24 డిసెంబరు 2025 పేజీలు 8

పందెం కోళ్ళు బరిలోకి దిగాయి.. సంక్రాంతికి ముందే కత్తి కట్టి కాలు దువ్వుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈపాటికే కూత మొదలైంది. రోజుకు లక్షల్లో చేతులు మారుతున్నాయి. జిల్లా, మండల సరిహద్దు ప్రాంతాలను అడ్డాగా చేసుకొని నిర్వాహకులు కోడి పందేలు వేస్తున్నట్లు సమాచారం. ఒంగోలు టౌన్, రూరల్, సంతనూతలపాడు, మద్దిపాడు, కనిగిరి, టంగుటూరు, సింగరాయకొండ ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. స్థానికంగా శివారులో ఉన్న పొలాలు స్థావరంగా మారాయి. పందేల నిర్వాహకులు పోలీసులు వచ్చినా క్షణాల్లో తెలుసుకునే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని చాకచక్యంగా తప్పించుకుంటున్నారు. సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్న కొద్దీ ఈ కోడి పందేలు ఊపందుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో పందెం కోళ్ళ ధరలు కూడా పుంజుకున్నట్లు తెలుస్తోంది.



# కత్తి కట్టిన పందెం కోడి!

- సంక్రాంతికి ముందే మొదలైన ఆట
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహణ
- గుండాయిపాలెం, పేర్నమిట్టలో మెరుపుదాడులు
- మండల సరిహద్దులు, శివారు ప్రాంతాలే అడ్డాలు
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు



సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో కోడి పందేల జోరు ఊపందుకుంటోంది. పోలీసుల కళ్ళుగప్పి మండల సరిహద్దులు, గ్రామ శివారు ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసుకొని జూదాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కోడి పందేల జోరు సాగుతున్నట్లు సమాచారం. సంక్రాంతి పండుగ ప్రారంభం నుంచే ఆట మొదలై.. ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న సమాచారం. నాలుగైదు రోజుల క్రితమే సంతనూతలపాడు మండలం పరిధిలోని పేర్నమిట్ట శివారులో కోడి పందేలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి 11 మంది నిందితులతో పాటు, 2 కోళ్ళు, 20 కత్తులు, రూ.5,140ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఒంగోలు రూరల్ మండలంలోని గుండాయిపాలెంలో కూడా కోడి పందేలపై దాడులు చేసి రూ.6500 నగదుతో పాటు, మిగతా 8లో



## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీపై సంపూర్ణ విశ్వాసంతో పార్టీ శ్రేణులు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ఒంగోలు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా క్షేత్రస్థాయిలో సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతామని, పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, బొల్లా నరసింహారావు, వేమూరి రామయ్య, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, టీడీపి నాయకులు గుంటిమడుగు శ్రీనివాస వర్మ, బత్తుల వెంకటాద్రి, అచ్చాల రవి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# పట్టణ ప్రాంతవాసులకు జీవనోపాధి కల్పించాలి

**పారిశ్రామికవేత్తలుగా తయారుకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధులు కల్పించి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జలసురక్ష, పెన్షన్ల పంపిణీ, బ్యాంకు లింకేజీ, ఇంటిపన్ను, ఉపాధిహామీ పథకం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక కుటుంబంఒక పారిశ్రామిత్త అనే నినాదంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుందన్నారు. మున్సిపల్ కమిషనర్లు వినూత్నమైన ఆలోచనలతో మున్సిపాలిటీలకు ఆదాయలు వచ్చే విధంగా షాపులను నిర్మించాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వ్యాపార కూడలళ్ల వద్ద షాపింగ్ నిర్మాణాలు చేపట్టి మెప్మా ద్వారా పట్టణ మహిళ లకు కేటాయించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జల సురక్ష మాసంగా ఈనెల ప్రకటించిన జరిగిందని జిల్లాలోని అన్ని పంచాయతీల్లో తాగునీటి పథకాలను, పైపులైను మరమ్మతులను నూరుశాతం పూర్తి చేయాలని దానికి సంబంధించిన మిగతా 6లో


8 లో...

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

# కాపులకు అండగా ఉంటా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాపు కుటుంబ సభ్యులకు ఎల్ల వేళలా అండగా ఉంటానని వంగ వీటి మోహన రంగా కుమార్తె ఆశాకిరణ్ హామీ ఇచ్చారు. టంగుటూరు మండలం లోని జయవరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు హాజరై ఎందుకు మంగళవారం ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా మిగతా 6లో



- నాలో ప్రవహిస్తుంది రంగా రక్తమే
- నా మొదటి లక్ష్యం రాధా రంగా మిత్రమండలి బలోపేతం
- మీడియాతో వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్

# రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం: ఎస్పీ ఉమామహేశ్వర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల జిల్లాలోని NH-16 పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పరిశీలించారు. మార్టూరు, జె. పంగులూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించి ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని NH-16 పరిధిలో మార్టూరు, జె. పంగులూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను, గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను MVI, NHAI, టోల్ ప్లాజా, రోడ్ సేఫ్టీ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. జాతీయ రహదారి పై మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతపూడి, రాజుపాలెం క్రాస్ రోడ్డు, కొలలపూడి, అమరావతి స్పిన్నింగ్ మిల్, జె.పంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అలవలపాడు క్రాస్ రోడ్డు, ముప్పవరం సాయిబాబా గుడి, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటాపురం క్రాస్ రోడ్డు, తిమ్మన్నపాలెం క్రాస్ రోడ్డు, మేదరమెట్ల గ్రామం, గ్రోత్ సెంటర్ లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నేషనల్ హైవేపైకి ప్రవేశించే ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎండి. మెయిన్, చీరాల AMVI రవి నాయక్, NHAI టీమ్ లీడర్ ఆర్. సురేష్ బాబు, NHAI సేఫ్టీ ఆఫీసర్ ఎస్.కే.బాసిత్, స్థానిక సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## డయగ్నోస్టిక్స్‌లో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని రమేష్ డయగ్నోస్టిక్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు మరియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఐ రాజేశ్వరి, ఎస్ఐ వాణిశ్రీ, చీరాల ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ భవాని ప్రసాద్, పాస్టర్ జోసఫ్, గిడియన్స్ బైబిల్ మిషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వై. జాన్సన్, చీరాల ల్యాబ్ అండ్ ఎక్స్‌రే అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరాం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు క్యాలెండర్‌ను ఆవిష్కరించి, క్రిస్మస్ సందేశాలను తెలియజేశారు. కార్యక్రమంలో ల్యాబ్ డైరెక్టర్ రిషాన్ జడన్‌తో పాటు సిబ్బంది ఏ. ఆనంద్, హరి, మానస, వి. జై కుమార్, మనోజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ ఉద్యోగులు అలసత్వం వహించవద్దు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని సచివాలయాలను డిప్యూటీ ఎంపీడీవో జ్యోత్స్న మంగళవారం పరిశీలించారు. సిబ్బంది హాజరు, రికార్డులను సమీక్షిస్తూ ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు సమగ్రంగా చేరవేయాలని, వాట్సాప్ గవర్నెన్స్, ఆధార్ అప్డేట్ వంటి అంశాలను క్షుణ్ణంగా వివరించారు. సచివాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చి, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## దేవస్థాన భూముల సర్వేలో తహసీల్దార్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దేవాదాయ భూములు అక్రమానికి గురికాకుండా భూములను సర్వే చేయించి దేవస్థాన శాఖకు అప్పగించే విధంగా చూడాలని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావుకు దేవాదాయ శాఖ అధికారులు అర్జీ రూపంలో ఇవ్వగా దీనిలో భాగంగా మంగళవారం మండలంలోని కూచినపూడి, ముత్తుపల్లి గ్రామాలలో ఉన్న దేవస్థాన భూములను పరిశీలించి సర్వేలో పాల్గొని వివరాలు అడిగి తెలుసుకుంటూ రికార్డులను పరిశీలిస్తున్న తహసిల్దార్ మురళి శ్రీనివాసరావు మరియు దేవాదాయ శాఖ ఈవో ఎం. నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతలపాడు కన్వీనెంట్ చర్చి ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పాస్టర్లు హాజరై సందేశాన్ని అందించారు. పాస్టర్లు జ్యోతి, అనిల్ కుమార్ ఏసుప్రభు విశిష్టతను సెమిక్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి సలోమి అన్నమ్మ గీతాలాపన సంఘస్తులను ఆకర్షించింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పర్చూరు ట్రైనింగ్ ఎస్సై పులి గోపి, సంఘ కాపరులు జూపూడి మార్క్, జూపూడి యూనికమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పిడతల విజయ్‌కుమార్‌రెడ్డి వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కీర్తిశేషులు పిడతల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే 25వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో ఉన్న స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలోని మొత్తం 25 మంది మానసిక వికలాంగుల కుఎస్.వి. జూనియర్ కాలేజ్ మరియు ఎస్.వి. డిగ్రీ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు మరియు సిబ్బంది సంయుక్తంగా భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో

డా. ఆర్. పోలిరెడ్డి, ప్రిన్సిపాల్ – ఎస్.వి. డిగ్రీ కాలేజ్,ఎం. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ – %ఎస్.వి. జూనియర్ కాలేజ్,మరియు రెండు కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని మానసిక వికలాంగులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం ద్వారా మానసిక వికలాంగుల ముఖాల్లో చిరునవ్వులు పూయడం చూసి నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా ముగిసింది.

## ప్రకృతి వ్యవసాయమే లాభసాటి: బి.వి.శ్రీనివాస్





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు అలవాటు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటం ద్వారా పేదరికం తగ్గించవచ్చునని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ఎన్ ఎఫ్ ఏ బి వి శ్రీనివాస్ అన్నారు. భట్టిప్రోలు మండల సమాఖ్య కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ మేక మేక శ్రీనివాసరావు,ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ,ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణలు పాల్గొనగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు చేరువ చేయడంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,డి ఆర్ డి ఎ –వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు పానుగంటి సూరిబాబు గారు మరియు కాట్రగడ్డ శ్రీనివాసరావులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయమండల ఎఫ్ ఎం టి లు దోవ ఝాన్సీ రాణి,బాలాజీ సురేష్,వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్స్,కె.రజిని కుమారి,పి నరేంద్ర, హానుకు వివిఏలు,వీహెచ్ఏ లు,సి డి ఐ రత్న కిషోర్,మండల సమాఖ్య ప్రతినిధులు,ధనలక్ష్మి, గ్రామ సమైక్య ప్రతినిధులు,యానిమేటర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుచరణీయం




రేపల్లె, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు అనుచరణీయమని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సాజిద్ పాషా అన్నారు. మంగళవారం విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ యేసుక్రీస్తు రక్షకుడని తమను రక్షిస్తాడని విశ్వాసుల ప్రగాఢమైన నమ్మకం అన్నారు. మనిషి స్వచ్ఛమైన మనసు కలిగి ఉండి, సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. తోటి మనిషికి హాని కలిగించకుండా ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనించాలన్నారు. క్రిస్మస్ కేక్ న కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కే రిజ్వానా మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు అనుచరణీ యమన్నారు. యేసుక్రీస్తు రక్షకుడని తమను రక్షిస్తాడని విశ్వాసుల ప్రగాఢమైన నమ్మకం అన్నారు. మనిషి స్వచ్ఛమైన మనసు కలిగి ఉండి, సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. తోటి మనిషికి హాని కలిగించకుండా ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనించాలన్నారు. దైవజనులు రాజు, మురళి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే యేసుక్రీస్తును ఆరాధించడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిబాబు, అనిల్ కుమార్, శశి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చోరీ కేసులో క్లూస్ టీం నమూనాలు సేకరణ

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో సోమవారం వెలుగు చూసిన గుంటుపల్లి హరిబాబు నివాస గృహం చోరీ కేసులో క్లూస్ బృంద సభ్యులు కీలక ఆధారాలను గుర్తించారు. సోమవారం రాత్రి చోరీ జరిగిన ప్రదేశంలో మూడు ఫింగర్ ప్రింట్ వారు సేకరించారు. అనుమానితుల చేతిగుర్తుల నమూనాలతో వీటిని పరిశీలించనున్నారు. ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఈ చోరీ కేసును ప్రతిష్టాత్మక తీసుకొని దర్యాప్తు ఆరంభించారు. అనుమానిత గ్రామాలలో అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక సమాచారం ద్వారా దర్యాప్తు వేగవంతం అయింది. త్వరలో ఈ చోరీ కేసు నిందితలను అదుపులోకి తీసుకుంటామని ఎస్సై నాగరాజు విలేకరులకు తెలియజేశారు.



## వ్యవసాయంలో సంస్కరణలకు అధ్యుడు చౌదరి చరణసింగ్

దర్శి, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి చౌదరి చరణ్ సింగ్ రైతు బాంధవుడు అయ్యారని కెవికె కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో 'జాతీయ రైతు దినోత్సవాన్ని' కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డా.జి.రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతు సోదరి సోదరులందరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ చౌదరి చరణ్‌సింగ్ వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చిన భారత రైతు బాంధవుడైయ్యారు అన్నారు. ఆయన పుట్టినరోజుని పురస్కంరించుకొని డిసెంబర్ 23ని 'జాతీయ రైతు దినోత్సవం'గా జరుపుకుంటారని తెలియజేశారు. చౌదరి చరణ్‌సింగ్ జమీందారీ నిర్మూలన చట్టం కోసం గట్టిగా రైతులకోసం నిలబడి సాధించిన, నాయకుడని గుర్తుచేశారు. ఈ చట్టం వచ్చిన తర్వాత భూస్వాముల నుంచి ఎక్కువ భూమిని తీసుకుని వాటిలో పనిచేస్తున్న నిజమైన రైతులకు ఇచ్చారన్నారు. అప్పటి వరకు భూస్వాముల వద్ద కూలి పనులు చేసిన రైతులే, అనంతరం ఆ భూమికి యజమానులయ్యారన్నారు. ఆయన చేపట్టిన ఈ భూసంస్కరణలతో చిన్న రైతులకు ఎంతగానో లబ్ధి పొంది చేకూరిందన్నారు. అదేవిధంగా రైతుల సామాజిక, ఆర్థిక ప్రగతికి ఈ సంస్కరణలు దోహదపడ్డాయని తెలియజేశారు. అనంతరం విక్షిత్ జి – రామ్– జి బిల్లు 2025 గురించి రైతులకు డాక్టర్ రమేష్ అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.టి.వేంకటేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.




## పురుగు నివారణకు చర్యలు

**వ్యవసాయాధికారి పి.శ్రీనివాసరావు**

బల్లికురవ మేజర్‌న్యూస్: మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు వ్యాప్తి ఆరంభమైందని దీని నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు రైతన్నలకు సూచించారు.మంగళవారం మండలం లోని కొణిదెన, రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు.రబీ మొక్క జొన్న తొలిదశ నుంచే కత్తెర పురుగు ఆశిస్తుంది.తల్లి రెక్కల పురుగు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులు గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలు చేస్తాయి.ఈ పురుగు నివారణకు 0.4 మి.లీ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5గ్రాముల ఇమామెక్టిన్ బెంజో యెట్‌ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసి నివారణ చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌలాలి, వివిఎ నాగయ్య,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం



బల్లికురవ మేజర్‌న్యూస్: రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని వైదన గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.పశువులలో తరచూ వచ్చే గర్భకోశ వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను రైతన్నలకు వివరించారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గర్భాశయానికి తరచూ ఇన్ఫెక్షన్లు సంక్రమించే క్రమంలో సరైన సమయంలో ఎదకు రాకపోవడం,చూడు నిలవకపోవడం, తరచూ చీము కారటం లాంటి సమస్యలు ఏర్పడతాయి అన్నారు.రైతులు సకాలంలో తమ పశువులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వైద్యచికిత్స చేయించాలన్నారు. పశువులను శుభ్రమైన వాతావరణంలో పెంచడం తోపాటు, అనారోగ్య సమస్యలను గుర్తించి వైద్యా ధికారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధి కారి పావని, గోపాలమిత్రలు, గ్రామస్తులు అధికసంఖ్య గల పాల్గొన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పశువులకు చికిత్సలు నిర్వహించి రైతులకు మందులు అందజేశారు.

## నూతన ఎస్ఐగా వెంకట రమణయ్య



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి వెంకట రమణయ్యని తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రాఘవ హనుమంతు. భూమిని మంతయ్య, నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు ఉపయోగపడే పెన్నులు, నోట్స్‌లు అందజేశారు.

# కందుకూరు ఐరన్ మ్యాన్ షేక్ అలీమ్

## మిస్టర్ ఆంధ్ర పోటీల్లో సెకండ్ విన్నర్



కందుకూరు, మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో కందుకూరు పట్టణం సంతోష్ నగర్‌కు చెందిన షేక్ అలీమ్ (ఎం.టెక్) తన అద్భుత ప్రతిభతో సెకండ్ విన్నర్‌గా నిలిచి కందుకూరుకు గర్వకారణంగా మారాడు.నిరంతర సాధన, క్రమశిక్షణతో బాడీ బిల్డింగ్ లో ముందుకు సాగుతున్న అలీమ్‌కు ఆయన తండ్రి షేక్ కరిముల్లా అందిస్తున్న సంపూర్ణ సహకారం, ప్రోత్సాహమే ఈ విజయానికి బలమైన ఆధారం అని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా షేక్ అలీమ్ మాట్లాడుతూ "మిస్టర్ ఆంధ్ర పోటీల్లో సెకండ్ విన్నర్‌గా నిలవడం నాకు ఎంతో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. క్రీడలతో పాటు ఉన్నత విద్యను సమన్వయం చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న షేక్ అలీమ్‌ను ప్రజలు అభిమానంగా కందుకూరు ఐరన్ మ్యాన్‌గా పిలుచుకుంటున్నారు. అలీమ్ సాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగత ఘనత మాత్రమే కాకుండా, మొత్తం కందుకూరుకు గర్వకారణంగా నిలుస్తోంది.

# నేడు వగ్గంపల్లిలో పిఏసిఎస్ పెట్రోల్ బంక్ ప్రారంభం

## హాజరుకానున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఇంధన కేంద్రం ప్రారంభోత్సవానికి కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మండల సింగిల్ విండో సహకార సంఘం చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, సహకార సంఘం డైరెక్టర్ రహీముల్లా మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. నేడు వగ్గంపల్లిలో జరగనున్న ఇంధన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై మండల ప్రజలకు ఆశీర్వాదం అందించాలని కోరారు. వగ్గంపల్లి కేంద్రంగా ఈ ఇంధన కేంద్రం ప్రారంభం కావడం వల్ల మండలంలో ఆర్థిక చలనానికి ఊతం లభించడమే కాకుండా సహకార రంగానికి మరింత బలం చేకూరుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఇంధన సౌకర్యం కల్పించే దిశగా ఇది కీలక ముందడుగుగా నిలవనుంది. నేడు వగ్గంపల్లిలో జరగనున్న పీఏసీఎస్ ఇంధన కేంద్ర ప్రారంభోత్సవం పామూరు మండల అభివృద్ధి ప్రస్థానంలో మరో గుర్తింపుగా నిలవనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వితంతువులకు, వృద్ధులకు చీరలు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏసుప్రభువు ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని డాక్టర్ మద్దాళి మాధవరావు ఆకాంక్షించారు. చీమకుర్తి క్రిస్టియన్ పాలెం పరిధిలోని బేతేలు ప్రార్థన మందిరం ప్రాంగణంలో శ్రీ అభయ సేవ ఫౌండేషన్ మరియు శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు మాతృమూర్తి స్వర్గీయ మద్దాలి రాజమ్మ తనయుడు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థంగా సెమీ క్రిస్మస్ వేడుకను పురస్కరించుకొని వితంతువులు, వృద్ధ మహిళలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెమీ క్రిస్మస్ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మద్దాళి మాధవరావు చేతుల మీదుగా సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి పాస్టర్లకు పిల్లలకు కేకును పంచారు. 60 సంవత్సరాల వయసులో కూడా పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ పేద విద్యార్థులకు, పేద వృద్ధులకు తోడ్పాటు అందిస్తున్న డాక్టర్ మద్దాలి మాధవరావును పాస్టర్లు అభినందనలు తెలుపుతూ ఘనసత్కారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ మీసాల హేమంత్ కుమార్,శిఖకొల్లి నవీన్, పాస్టర్ పాటిబండ్ల కోటేశ్వరరావు, షాలేం రాజు, చిరంజీవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కూలులో సెమీక్రిస్మస్ వేడుకలు




సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని గీతం స్కూల్లో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో నృత్యాలు చేసి పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ జీసస్ జన్మించడం వల్ల ప్రపంచానికి వెలుగు వచ్చిందని ఆయన బోధనలో ఆచరణీయమని శాంతి, దయ, కరుణ, ప్రేమ కలిగి తోటి వారి పట్ల మసలుకోవాలని క్రీస్తు జీవిత సందేశం ద్వారా వివరించి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తాజుద్దీన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉగ్రకు శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ప్రజా నాయకుడు కనిగిరి అభివృద్ధి ప్రదాత, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి హనుమంతునిపాడు మండల కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తెలుగు దేశం పార్టీ మరింత బలంగా ఎదగాలని, ప్రజల మన్ననలు సంపాదించాలని ఆశిస్తూ మన జాతీయ నాయకుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లాకు కనిగిరికి మంచి సేవకుడిగా పేరు పొందాలని తెలియజేశారు.

## చిన్నదోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న పెసర పంట ను సందర్శించి రైతులకు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రబీలో సాగు చేసిన ప్రతి పంటను ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. పొగాకు పంట సాగు చేయరాదని, పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న, మినుము, బొబ్బర్లు, జొన్న పంటలు సాగు చేయాలని, ఈ పంటలు సాగు చేసినట్లయితే పెట్టుబడిని కూడా తగ్గించు కోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నదోర్నాల సర్పంచ్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శిరీష, డి.పార్వతి బాయి, రైతులు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజలలో "మారం"

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం కె. అగ్రహారంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ధనుర్మాస కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటేష్, రవి రామానుజాచార్యులు, దామోదరరావు, హరి, రాంబాబు, శీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**


బాపట్ల జిల్లా అద్దంకి మండలం వేలమూరిపాడు గ్రామానికి చెందిన వెలనాటి రంగయ్య తండ్రి వెంకటేశ్వర్లు, వెలనాటి విజయధర్ తండ్రి వెంకటనారాయణలకు సంబంధించిన ఇంటి స్థలం తాలూకు డాక్యుమెంట్లు పోయినవి. సర్వే నెంబరు 1160/1సిలో 550 చ.గ. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబరు 2108గా నమోదు చేయబడ్డాయి. పది రోజుల క్రితం జిరాక్సుల నిమిత్తం ఇంటి నుండి ఆటోలో వెళ్తుండగా సదరు డాక్యుమెంట్లు, బ్యాగ్ పోయినది. దొరికిన వారు దిగువ చిరునామాకు తెలియజేయగలరు

**వెలనాటి రంగయ్య,**
**తండ్రి వెంకటేశ్వర్లు,**
**వేలమూరిపాడు,**
**ఫోన్ నెం: 9014875398.**

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# తెదేపా అభ్యున్నతికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నక్కల రాఘవ మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాఘవను ఎమ్మెల్యే ఏలూరి శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీకి అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసి తెలుగుదేశం



పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ప్రజాసేవే లక్ష్యంగా, పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేస్తే రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నక్కల రాఘవ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరి పాల్గొన్నారు.



## స్టువర్టుపురంలో మన ఊరు మన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని స్టువర్టుపురంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్ర మం స్థానిక ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు మంగళ వారం నిర్వహించారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు లిఖితపూర్వకంగా అర్జీలు అందించి మా సమస్యలు పరిష్కరించండి అంటూ ఏకరూపెట్టారు. వినతి పత్రాలు అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు అందుబాటులో లేని అధికారులను ఫోన్ లోనే సంప్రదించి సమస్య త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు.



## జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరణ

సూర్యప్రతినిధి, బాపట్ల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ వారి ఆధ్వర్యం లో ఈనెల 30న బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల నందు నిర్వహించే జాబ్ మేళా గోడ పత్రిక ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇలాగే జాబ్ మేళాలు ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియచేశారు. కార్యక్ర మంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం.మాధవి, ప్లేసెమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, రవి కిరణ్, ఏ డి యస్ డి (ఇంచార్జ్) హారిక సౌగంధి తదితరులు పాల్గొన్నారు.




## పారిశ్రామిక సందర్శనలో 'పేస్ పాలిటెక్నిక్' విద్యార్థులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: పారిశ్రామిక సందర్శనలో భాగంగా స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సూరారెడ్డిపాలెంలోని గ్లోబల్ రెడీ మిక్స్ కాంక్రీట్ పరిశ్రమను శుక్రవారము సందర్శించారు, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ విభాగం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంక్రీటు తయారీ గురించి ఇండస్ట్రీ ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ ఇన్చార్జి రమేష్, ఉదయ్, విద్యార్థులకు తెలిపారు. రెడీ మిక్స్ ఫ్యాక్టరీని సందర్శిస్తున్న విద్యార్థులు తయారీకి కావాల్సిన రా మెటీరియల్, దాని వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా పేస్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో చదువుతో పాటు విజ్ఞానాన్ని సాధించేందుకు ఇండస్ట్రీ సందర్శన ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె.మూర్తి, పేస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి.కోటిరెడ్డి, డీన్ ఆఫ్ ఎకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వీరాంజనేయులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కె.రూపా అక్కేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన మన్నేపల్లి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ల నారాయణరెడ్డి, పలువురు నాయకులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పగుచ్ఛం అందజేసి కనిగిరి ప్రాంతాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నందుకు టిడిపి అధిష్ఠానం గుర్తించి ప్రకాశంజిల్లా టిడిపి అధ్యక్షులుగా నియ మించిన సందర్భంగా జిల్లాలో టీడీపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఉగ్రకు తెలిపి శుభాకాంక్షలు



తెలిపారు. ఈకార్యక్రమంలో ఉగ్రనరసింహారెడ్డిని కలిస నవారిలో మన్నేపల్లి శ్రీనివా సులు, బోయళ్లనారాయణరెడ్డి, గ్రంధిహేమ సుందరం, పోకల మాలకొండయ్య, రేనాటివెంకటేశ్వర్లు, వరికూటి హనుమంతు, బోయినరా యుడు తదితరులు ఉన్నారు.



## సోషల్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం రెవిన్యూ పరిధిలోని కొండ దగ్గర సోషల్ పార్కు నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమ వుతున్న పార్కును సందర్శించిన ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రాహ్మరెడ్డి, హాజీపురం చెరువు చైర్మన్ కోటపాటి రమేష్ రెడ్డి, నాగిరెడ్డి బోటికరల్ల పాడు ములే బ్రహ్మరెడ్డి, ఎరువారిపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, లింగారెడ్డిపల్లి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు క్రిస్మస్ కానుక అందజేసిన పొడపాటి సుధాకర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందు కూరు నియో జకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు మండలంలోని కరేడు పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి నగదు సహాయం అందించాలని భావించారు. ఎమ్మెల్యే సూచన మేరకు మండల తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ పొడపాటి సుధాకర్ 13 మంది కార్మి కులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు చొప్పున మంగ ళవారం నగదు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండు గను కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యేకి, మండల ఇంచార్జ్ సుధాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు



నేలటూరి ఆదామ్, పార్టీ సీనియర్ నాయకులు సుంకర చెంచురామిరెడ్డి, కన్నా ప్రసాదు, చిట్టా ప్రభాకర్ రెడ్డి, ద్వారం స్వామి శేఖర్ రెడ్డి, సంకే పాల్ చంద్ర రావు, స్టూడియో వాసు సుధాకర్, పున్నే పల్లి శ్రీను, గోపాల్, వెంకయ్య, వడ్డీ బ్రహ్మయ్య, కృష్ణ మస్తాన్ పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సాయిలత ఎంపిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని విద్యానికేతన్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఆరికాటి సాయి లత జాతీయస్థాయి జూనియర్ కబాడీ పోటీలకు ఎంపి కవటం జరిగింది. ఈనెల 10, 11,12, 13 తేదీలలో పలనాడు జిల్లా పెద్దకురపాడులో జరిగినటువంటి 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబాడీ టోర్నమెంట్లో మా విద్యార్థిని ఆరికాటి సాయిలత బాపట్ల జిల్లా కి ప్రాతినిత్యం వహించి,ఆడి మంచి ప్రావీణ్యం సాధించి జాతీయస్థాయికి సెలెక్ట్ కావటం జరిగిందని విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.రవీంద్ర బాబు తెలిపారు. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రమీల ఉపా ధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# మహబూబ్ సుభాని దర్గా 50వ గంధ మహోత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆకుల వీధి దర్వాజా గల్లీలో వెలసి ఉన్న శ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని దర్గాలో నిర్వహించిన 50వ గంధ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. హిందూ, ముస్లిం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్వమత సౌహార్దాన్ని చాటుతూ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి, కటకం ఇండ్ల నుంచి స్వామివారికి ప్రత్యేకంగా సిద్ధం చేసిన గంధాన్ని మేళతాళాలు, ఫకీర్ల గానాబజానా మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గా వద్ద సమర్పించారు. గంధ మహోత్సవంలో భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకొని మహబూబ్ సుభాని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామోత్సవం నిర్వహించారు. భక్తుల



సౌకర్యార్థం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. మంగళవారం రాత్రి రాజేష్ డాన్స్ మాస్టర్ నేతృత్వంలో నిర్వహించిన కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమాలలో దర్గా కమిటీ సభ్యులు హిందూ, ముస్లిం భక్తులు పాల్గొన్నారు.

# శ్రీహర్షిణీలో ఘనంగా 'సెమీ క్రిస్మస్ వేడుకలు'

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల, ఏడుగుండ్లపాడు లో సెమీ క్రిస్మస్ వేడుకలను విద్యార్థుల ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం క్రిస్మస్




అలంకరణలు, నక్షత్రాలు, కేరోల్స్‌తో పండుగ వాతావరణాన్ని సంతరించు కుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్ గారు, డైరెక్టర్ జి.హర్షిత్, అధ్యాపకులు హాజరై విద్యార్థులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతూ, 'క్రిస్మస్ అనేది ప్రేమ, క్షమ, సేవ, త్యాగం వంటి మానవీయ విలువలను గుర్తు చేసే పండుగ. యేసు క్రీస్తు బోధనలు మన జీవితాలను సానుకూల మార్గంలో నడిపించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయి' అని తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థులతో చురుకైన సంభాషణ జరిపి, నైతిక విలువలు, మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.కె.సుధీర్ చక్రవర్తి మాట్లా డుతూ 'ఈ తరహా క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో మానవత్వం, సౌహార్దం, ఐక్యతను పెంపొంది స్తాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆలపించిన క్రిస్మస్ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహిం చడంలో సహకరించిన యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఆనందం, ఐక్యతను మరింత పెంచాయని వారు పేర్కొన్నారు.

# జిల్లాలో పార్టీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే నేత ఉగ్ర నరసింహారెడ్డి



**సోషల్ ఫారెస్ట్ పార్క్‌లో ఉగ్రకు పువ్వాడి శుభాకాంక్షలు**

**పుష్పగుచ్ఛం, కర్నూలు స్వీట్స్‌తో అభినందనలు**

**జిల్లాలో టిడిపి పూర్వ వైభవానికి ఉగ్ర నాయకత్వమే దిశానిర్దేశం**

పామూరు, మేజర్ న్యూస్ : ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే సామర్థ్యం ఉన్న నేత కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని టిడిపి పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నికైన సందర్భంగా మంగళవారం కనిగిరిలోని సోషల్ ఫారెస్ట్ పార్క్‌లో డాక్టర్ ఉగ్రను పువ్వాడి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు కర్నూలు స్వీట్స్‌ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంలో ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడే నేతగా ప్రజల సమస్యలపై స్పష్టమైన దృష్టి కలిగిన నాయకుడిగా ఉగ్ర నరసింహారెడ్డి పేరు ఇప్పటికే ప్రజల్లో బలంగా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మరెన్నో కీలక రాజకీయ పదవులు అధిరోహించాలన్నారు. ప్రకాశం జిల్లాలో టిడిపి పూర్వ వైభవానికి ఉగ్ర నాయకత్వం మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), యారవ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ

**నగదు చెక్కును అందజేసిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసుశాఖ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అన్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ తేదీ:11.11.2025న అనారోగ్యంతో మరణించిన కీర్తి శేషులు హెడ్ కానిస్టేబుల్ నంద్యాల శ్రీనివాసులు భార్య రాధకి బ్యాంకు అఫ్ బరోడా వారు పోలీస్ శాలరీ ప్యాకేజీ పథకం కింద అందించిన రూ.15,00,000చెక్కును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాస రావు, ఆర్ఐ రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎంఎస్ఎంఈ బ్రాంచ్, ఒంగోలు, బ్యాంకు అఫ్ బరోడా మేనేజర్ వికాస్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతి విద్యార్థులకు బాసట

**కలెక్టర్ పి.రాజాబాబు: జెడ్పీ నిధులతో ఉచిత విద్యా సామగ్రి పంపిణీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం కీలక ముందడుగు వేసింది. జిల్లా కలెక్టర్ పి.రాజబాబు ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత విద్యా సామగ్రిని విద్యార్థులకు ఘనంగా పంపిణీ చేశారు. కలెక్టర్ హితబోధ 'చదువే మీ ఆయుధం' ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయ కమైన సందేశాన్ని ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీకు అన్ని వసతులు కల్పిస్తోంది. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు. ఈ విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. మీ విజయమే జిల్లాకు గర్వకారణం. పదో తరగతి మీ భవిష్యత్తుకు పునాది, దీన్ని పటిష్టంగా నిర్మించుకోండి,అని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈవో చిన్న ఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్, తదితరులు ఉన్నారు.

# కొత్త ఏడాదిలో వెలుగొండ జలాలు

**రైతన్న కోసమే మన ప్రభుత్వం : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం శాసనభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలం గొల్లపల్లి పంచాయితీలో ఏడిఏ బాలాజీ నాయక్, వ్యవసాయఅధికారి పి.జోష్ణదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారుమన పూర్వీకులు ఆరికలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు, వంటి తృణధాన్యాలను సాగు చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తృణధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువని, రైతులు వీటిపై దృష్టి పెట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం తృణధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్, ద్వారా చిన్నపాటి పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలు ఇచ్చి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తర్లుపాడు మండలానికి వెలుగొండ జలాలు తెచ్చేందుకు తాము చేసిన పోరాటాన్ని ఎమ్మెల్యే వివరించారు. వచ్చేఏడాదిలోపువెలుగొండప్రాజెక్టును పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందిస్తామని ధీమా వ్యక్తంచేశారు. మార్కాపురం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,



తీసుకున్న నిర్ణయం పట్ల గొల్లపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి గ్రామప్రజలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గోపీనాథ్ చౌదరి, మాజీ జడ్పిటిసి రావి బాషాపతిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మేకల వెంకట్ యాదవ్, చింతలపూడి వెంకటేశ్వర్లు, వేసేపోగు జాన్, కొలగట్ల నారాయణరెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, దాసు, ఈర్ల వెంకయ్య, నంద్యాల కాశయ్య తిరుపతయ్య , నంబుల లక్ష్మయ్య, పెసల వెంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహ, కందుల చిట్టిబాబు, షేక్, ఖాసీంవలి, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దర్శిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా

**హైమాస్ లైట్‌లను ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి**




దర్శి, మేజర్‌న్యూస్: అభివృద్ధిలో దర్శిని నెంబర్ వన్ స్థానంలో నిలబెడతనని, సంక్షేమ, అభివృద్ధి ప్రజలు అవసరాలు తీర్చే దిశగా కృషి చేస్తున్నట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైమాస్ లైట్స్ ప్రారంభోత్సవంలో టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన దర్శి రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి ఎజెండాగా నా 20నెలల ప్రయాణం సాగుతుందని ఆమె వివరించారు. అదేవిధంగా శాశ్వత మంచినీటి అవసరాలు తీర్చే దిశగా ఇంటింటికి కుళాయి లక్ష్యంగా అమృత పథకం త్వరలో దర్శి పట్టణ ప్రజలకు అంకితం చేయబోతున్నామని డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఎ.యం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం కే పల్లిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సెమీ ఈక్రిస్మస్ వేడుకలు కొత్తపట్నం స్వాతంత్ర సమరయోధుల భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కేకులు కట్ చేసి పలువురు ఆనందాలను పంచుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని పంచాయతీ కార్యదర్శి జే. సంపత్ తెలియజేశారు. పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం సర్పంచ్ మాకాని శ్రావణి, పల్లెపాలెం గ్రామ నాయకులు పిన్ని దేవప్రసాద్, ఎంపీటీసీ నరసింహారావు, కొత్తపట్నం గ్రామ నాయకులు పులి శ్రీను, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబుని కలిసిన తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో వెలగపూడి సచివాలయంలో మంగళవారం జాతీయ నాయక్నుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హనుమంతునిపాడు టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



## మాదిగ జాతికి దక్కిన గౌరవం

### పిల్లిమాణిక్యరావును సన్మానించిన సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావును మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో, ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మాణిక్యరావుకు రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున శుభా కాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందమూరి ఎన్టీ రామారావు విగ్రహం ఎదుట పిల్లి మాణిక్యరావు చేత కేక్ కట్ చేయించి ఆయనకు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలకు రాజకీయంగా గుర్తింపు కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్‌కుమార్, డొక్కా శ్రీనివాసరావు, తేళ్ల జయరాజ్, బందారు సురేష్, పొగడ్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 26న కూరగాయల మార్కెట్లో షాపులకు వేలం

### మున్సిపల్ కమిషనర్ బై.రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీమతి మాజేటి సువర్చలాదేవి మెమోరియల్ కూరగాయల మార్కెట్ నందు షాప్ రూమ్ నెంబర్ 6 (జన రల్), 7 (ఎస్.సి.), మరియు 10 (జనరల్ )లకు తేది 1-2026 నుండి 31-12-2028 వరకు 3 సంవత్సరముల కాల మునకు లీజునుకు కేటాయించుటకు 26వ తేది సాయ ంత్రం 3:30 గంటలకు, మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలం వేయడం జరుగుతుంది, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ-పంట నమోదు ప్రతి రైతుకు తప్పనిసరి

పొదిలి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండాయ పాలెం, మూగచింతల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ విస్తరణ అధికారి కె. అరుంధతి మాట్లాడుతూ, రబీ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను విధిగా ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే రాయితీలు, పంట బీమా మరియు మద్దతు ధరకు పంట విక్రయించుకోవడానికి ఈ-పంట నమోదే ప్రామాణికమని స్పష్టం చేశారు. అనంతరం కంది పంటలో సస్యరక్షణ చర్యలు మరియు బెట్ట పరిస్థితుల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.







## నెల్లూరు ఎస్పీ అజితాను కలిసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ డా.అజితా వేజెండ్లని మంగళవారం మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడారు. అనంతరం నెల్లూరులోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని నెల్లూరు నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## కాపులకు అండగా ఉంటా



మొదటి పేజీ తరువాయి కాపు నేతలతో ఒంగోలులోని ఆస్టాన హోటల్లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాపు నేత బాలిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆశా కిరణ్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు సాయి శక్తుల పని చేస్తున్నానన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు వంగవీటి మోహనరంగా ఫోటోలు పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇదే రోజున మోహన్ రంగా దళితులతో కలిసి విజయవాడ నగరంలో ఇళ్ల స్థలాల కోసం నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేసుకు న్నారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు. రాధారంగ మిత్రమండలి రాష్ట్రవ్యాప్తం గా బలోపేతం చేయటమే తన ముందున్న మొదటి లక్ష్యం అన్నారు. అందుకోసం రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అన్ని మండలాలు పర్యటిస్తానని పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీన ఆర్కే బీచ్‌లో నిర్వహించి కాపునాడు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాపునేత బాలి శెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ భవిష్యత్తు కార్యక్రమాలలో కాపులంతా వంగవీటి ఆశకిరణకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కాపు నేత బుజ్జి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా, అన్ని వర్గాల పేద ప్రజలను కలుపుకొని రాధారంగా మిత్రమండలి ముందుకు సాగుతుందన్నారు. రాధారంగా మిత్రమండలి బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన కాపు నేతలు, మహిళా నేతలు మాట్లాడారు. అనంతరం పలువురు ఆశాకిరణ్‌ను ఘనంగా సత్కరించారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు మార్గం అనుసరనీయ మైందని ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని నడవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దర్శి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా డా.కడియాల లలిత్ సొంత నిధులతో మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, కౌన్సిలర్ ఇత్తడి సునీత, దినకర్, కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు, టిడిపి నాయకులు సంగా తిరుపతి రావు, కనకం శ్రీను, సానే సుబ్బయ్య, కె.శ్రీను, వాసు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హైస్కూలులో సెమీ క్రిస్మస్ వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ముటుకుల సిద్ధార్థ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరి గాయి. డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకా రాలతో కళకళలాడింది. విద్యార్థులు తయారు చేసిన క్రిస్మస్ స్టార్‌లు, పేపర్‌క్రాఫ్ట్ అలంకారాలు పాఠశాల ఆవరణకు ప్రత్యేక అందాన్ని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ పాటలకు వినోదాత్మక యాక్షన్ డ్యాన్సులు చేస్తూ అలరించారు. పాస్టర్ విజయ్ కుమార్ క్రిస్మస్ సందేశం అందిస్తూ క్రీస్తు జన్మదినం సేవా భావం, ప్రేమ, దయ వంటి విలువలను ప్రతిఒక్కరూ ఆచరించా లని పిలుపునిచ్చారు. పిల్లలలో మంచితనం, పరస్పర సహకారం పెంపొందేలా సందేశాన్ని అందించారు. తరువాత ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు కేక్ కట్ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాలలో పాటలతో కార్యక్రమానికి మరింత పండుగ హంగులు చేకూర్చింది. వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాల మొత్తం క్రిస్మస్ సందడితో మార్మోగింది.






## ఫుడ్ సేఫ్టీ అధికారులపై వినియోగదారుల సంఘం ఆగ్రహం

పొదిలి, మేజర్‌న్యూస్: తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వినియోగదారుల హక్కుల దినోత్సవ సమావేశం వాడివేడిగా జరిగింది. ఆహార భద్రతా అధికారుల పనితీరుపై వినియోగదారుల సంఘం సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపా రులు ఆటలాడుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం సభ్యులు చౌదరి మాట్లాడుతూ పొదిలిలో కల్తీ వ్యాపారాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని, అధికారులు కనీసం నెలకు ఒక్కసారైనా తనిఖీలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. మార్కెట్లో విచ్చలవిడిగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నా అధికారులు కళ్ళు మూసుకుని ఉన్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారి స్పందిస్తూతాము క్రమంతప్పకుండా తనిఖీలు చేస్తు న్నామని వివరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

## బాలికల హాస్టల్‌లో 170 మంది విద్యార్థినిలకు స్వెట్టరులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రణాళికాబద్ధంగా, ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఎం మురళిబాబు పేర్కొన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు సబ్ రిజిస్ట్రార్ మురళి ఆధ్వర్యంలో స్వెట్టర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వాళ్ళు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. హాస్టల్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సందర్భంగా వసతి గృహం అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక సబ్ రిజిస్ట్రార్‌ను జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు అభినందించారు. ఈ సంద ర్భంగా అధికారులు వసతిగృహంలో అందుతున్న వసతు లను, మరుగుదొడ్లను, వంటగదిని పరిశీలించారు. కార్యక్ర మంలో వార్డెన్ అరుణ, సబ్ రిజిస్ట్రార్ రైటర్ మందపాటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతవాసులకు జీవనోపాధి కల్పించాలి

మొదటి పేజీ తరువాయి నివేదికలను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మెప్మా ద్వారా మంజూరు చేసిన బ్యాంక్ లింకేజి రుణాలను నూరు శాతం గ్రౌండ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ కు అను సంధానంగా బ్యాంక్ లింక్ రుణాలను మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లారెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మణ నాయక్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# యోగాసన ఛాంపియన్‌షిప్ జయప్రదం చేద్దాం: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇండియన్ యోగ ఫెడరేషన్ నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27,28,29 తేదీలలో నిర్వహిస్తున్న 44వ జాతీయ స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ - 2025 ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి జయప్రదం చేద్దామని బాపట్ల శాసన సభ్యులు, జాతీయ యోగాసనా ఛాంపియన్ షిప్ 2025 ఆహ్వాన కమిటీ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపు ఇచ్చారు. మంగళవారం బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద 44వ జాతీయ స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ 2025 గోడ పత్రికను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని 26 రాష్ట్రాలకు చెందిన, 16 విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపించిన రాష్ట్రస్థాయి ఛాంపియన్లు 600 మంది ఈ జాతీయ



స్థాయి చాంపియన్ షిప్ కు హాజరు అవుతారని, రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. 15 సంవత్సరాల తరువాత ఆంధ్రప్రదేశ్ కు ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహించే అవకాశం లభించగా ఆ పోటీలకు బాపట్ల నియోజకవర్గం వేదిక కానుండటం హర్షణీయమని, బాపట్ల మండలం జిల్లెల్లమూడి విశ్వ జనని పరిషత్ ప్రాంగణంలో 3 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల కు సంబంధించిన పలు ఏర్పాట్లపై ఇప్పటికే సమీక్షించడం జరిగిందని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రత్యేకంగా జిల్లెళ్ళమూడి లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ చైర్మన్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్ళం హరినాథ రెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు శీలం శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు వీరభద్రరావు, ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ తదితరులు ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## సీఎంతో జూమ్ మీటింగ్‌లో సెయింట్ ఆన్స్ విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ విషయాన్ని కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. సీఎం మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, 2047 నాటికి ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. డేటా సెంటర్లు, ఎకోసిస్టమ్స్, గ్రీన్ ఎనర్జీలో దీని పాత్ర కీలకమని చెప్పారు. విద్యార్థులు కష్టపడి గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగాధిపతి డా. సిహెచ్ హరికిషన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర త్రోబాల్ పోటీలకు బాపట్ల జట్టు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలో జరిగిన త్రోబాల్ పోటీలలో బాపట్ల డివిజన్ ఉపాధ్యాయ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనదని యాజలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలియజేశారు.మంగళవారం జరిగిన త్రోబాల్ ఫైనల్ పోటీలలో చీరాల ఉపాధ్యాయ మహిళా జట్టుపై బాపట్ల డివిజన్ మహిళా ఉపాధ్యాయ జట్టు ప్రతిభకనబరిచి జనవరి 3,4 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు.త్రోబాల్ లో ప్రతిభకనబరిచిన ఉపాధ్యాయులు బి.సుగుణమణి,కె.జి.ఎల్ మాధవీలత,ఎం.వీరజ్యోతి,డి.సుభాషిణి, ఎన్ .రంజిత,బి. వరలక్ష్మి, ఎన్ నాగమల్లేశ్వరి, ఎం.మెర్సీ,వై.లక్ష్మీ భవాని,శ్రావణి, వాణి, ఇ.కోటేశ్వరమ్మ,పి.కోటేశ్వరమ్మ మొత్తం 13 మంది లో 8 గురు యాజలి హైస్కూల్ ఉపాధ్యాయులు,6 గురు మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరు కర్లపాలెం మండలం ఉపాధ్యాయులు కావడం విశేషం. రాష్ట్ర పోటీలలో కూడా ప్రతిభకనబరిచి విజయం సాధించాలని మండలం లోని ఉపాధ్యాయులు కోరుతూ అభినందనలు తెలియజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సుగుణమణి తెలియజేశారు.

## జిల్లా టిడిపి రథసారథి, ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా టిడిపి రథసారథి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి, సీనియర్ నేత గుంటిమడుగు శ్రీనివాసవర్మ పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులుగా నియమితులైన మీనాయకత్వంలో రాష్ట్రంలోనే జిల్లాను ఆదర్శంగా టిడిపిని అభివృద్ధి పథంలో నడిపించాలని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలో యువతకు ఉపాధి కల్పన, పరిశ్రమల స్థాపన, సంక్షేమం, అభివృద్ధి పనులను మరింతగా చేసి ఆదర్శ నియోజకవర్గంగా కనిగిరిని రాష్ట్రంలో మొదటి



స్థానంలో నిలబెట్టాలని కోరుకుంటూ జిల్లా అధ్యక్షుడుగా నియమితులైన సందర్భంగా ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఉగ్రనరసింహారెడ్డికి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు, అభిమానులు ఉన్నారు.

## పంచాయితీ మాజీ సభ్యులు వేల్పూరి అకాల మృతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ అభిమాని, భట్టిప్రోలు పంచాయతీ బోర్డు మాజీ సభ్యులు వేల్పూరి వెంకట కోటేశ్వరరావు మంగళవారం అకాల మృతి చెందారు.ఉదయం ఎనిమిది గంటలకు వార్తాపత్రికను చదువుతూ ఒక్క మారుగా కుప్పకూలిపోయాడు. కోటేశ్వరరావు1986..91 మధ్యకాలంలో భట్టిప్రోలు వ్యవసాయ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గా,1988..95 మధ్యకాలంలో తూనుగుంట్ల రామమోహనరావు సర్పంచిగా చేస్తున్న సమయంలో పంచాయతీ బోర్డు సభ్యులుగా పని చేసి గ్రామానికి ఇతోదిక సేవ చేశారు.ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు,



ఒక కుమార్తె కలరు. ఈయన చిన్న కుమారుడు ఆంధ్ర ప్రదేశ్ కాపునాడు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు.ఈయన మృతి తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో సిద్ధార్ధ ఇంగ్లీష్ మీడియం హై సల్ కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు, తూనుగుంట్ల సాయిబాబా, యర్రంశెట్టి నందీశ్వర రావు,దేవినేని రామచంద్రరావు, కుంచే వెంకటేశ్వరరావు,కుంచే శంకరరావు, లక్ష్మీ ప్రసన్న కుమార్,పలు పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు ఉన్నారు.

## హనుమంతునిపాడు పంచాయతీలోనే మోరావారిపల్లెను ఉంచాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతుని పాడుపంచాయతీ లోని మోరవారిపల్లి గ్రామంను విడగొట్టి నూతనంగా ఏర్పడు ఆవులవారిపల్లి పంచాయతీలో చేర్చుటకు ప్రపోజల్ పంపిన ఎంపీడీఓకి ఆ గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తూ హనుమంతునిపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యక్కటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మొరావారిపల్లి గ్రామ ంను హనుమంతునిపాడు పంచాయతీలో ఉం టేనే గ్రామస్తులందరికీ



అందుబాటులో ఉం టుందని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. కార్యక్ర మం లో మోరవారిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల పరిషత్ సర్వసభ సమావేశం ఈనెల 27వ తారీకున శనివారం ఉదయం 10 గంటలకు ఎంపిపి నీరుకట్టు వాసు బాబు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో



నేతాజీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని జడ్పీటీసీ లు ఎంపిటీసీలు సర్పంచ్ లు తోపాటు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సర్వసభ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## నేడు ఆయుర్వేద వైద్యశాలకు శంకుస్థాపన: తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఆయుర్వేద వైద్యశాలకు బుధవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు శంకుస్థాపన చేయనున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా మంగళవారం



తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు భట్టిప్రోలు గ్రామములోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవనం పురాతనమై, పడిపోవటానికి సిద్ధంగా ఉన్నందున నూతన భవన నిర్మాణమునకు శంకుస్థాపన జరగనున్నట్లు ఆయన తెలిపారు.ఆయుష్ డిపార్టెంట్ నుండి రూ. 35-00 లక్షలు గ్రాంట్ మంజూరైనవనీ.సదరు పురాతన భవనాన్ని ఇటీవల పడగొట్టినందున సదరు నిధులతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు బుధవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు,వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు భట్టిప్రోలు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి స్థలంవద్దకు బుధవారం వచ్చు చున్నారు. కావున గ్రామ లోని ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా సాయిబాబా కోరారు.



## గిరిజనలకు కనీస సౌకర్యాలు కల్పించండి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గిరిజన కుటుంబాల వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ కరిద్దుల సురేష్ అన్నారు.కర్లపాలెం పంచాయతీ తారకరామానగర్ సమీపంలోని రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీను బాపట్ల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.అబ్బి సందర్శించారు. వారి సమస్యలని అడిగి తెలుసుకొన్నారు. త్రాగు నీరు, విద్యుత్,రోడ్డు, విద్యస్థలాలు లేని వారికి స్థలాలు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు.కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇక్కడ ఉండలేక పోతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంక్షేమ సంఘం నాయకులు చిన్నపోతుల హరిబాబు,కరేద్దుల ప్రసాద్,మొగలి మధు,కాలనీ వాసులు కోటపాటి రాజు,దేవరకొండ నాగేశ్వరావు, కట్టా వెంకటేశ్వర్లు, బాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ జట్టు విజయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో 16 కళాశాలల జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్‌లో క్విస్ కాలేజీ జట్టును వరుసగా రెండు సెట్లలో ఓడించి సెయింట్ ఆన్స్ జట్టు విన్నర్స్‌గా నిలిచిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్‌బాబు విద్యార్థులను అభినందించారు. జట్టులో ఆర్. రమణ, జి.వి.ఆర్. తేజారెడ్డి, రాజారత్నం, మైకేల్, దాని, సాయి కుమార్, నవీన్, ఆదిత్య, వెంకటమణికుమార్ పాల్గొన్నారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో అధ్యాపకులు, విద్యార్థులు జట్టును ఘనంగా సత్కరించారు.

## అడిషనల్ లోడ్ పెంచుకుంటే 50 శాతం రాయితీ

దర్శి, మేజర్‌న్యూస్: మీ గృహ విద్యుత్ సర్వీస్ నెంబర్లకు అదనపు లోడ్, అడిషనల్ లోడ్ స్వచ్ఛందంగా పెంచుకుంటే విద్యుత్ శాఖ 50శాతం తగ్గింపు సౌకర్యం కల్పిస్తున్నారని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ డివి సచ్చిన్ కుమార్ తెలిపారు. ఒక్క కిలో వాట్‌కి 1250 తగ్గును ఈ అవకాశం నేటి నుంచి ఈ నెల 31వ తేది సాయంత్రం వరకు ఉందున్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారంకై మీ దగ్గరలోని విద్యుత్ కేంద్రం వద్ద సంప్రదించగలరని ఎఈ సచ్చిన్ కుమార్ కోరారు.



# ప్రాథమిక రంగంలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రాథమిక రంగంలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ - దాని అనుబంధ రంగాలలో నెలకొన్న పరిస్థితులపై ఆయన సమీక్షించారు. క్షేత్రస్థాయి స్థితిగతులు, ప్రభుత్వ పథకాల అమలు, పరిస్థితులకు తగినట్లుగా వృద్ధి సాధించేలా శాఖాపరమైన ప్రతిపాదనలపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి)లో ప్రాథమిక రంగం నుంచి వస్తున్న ఉత్పత్తి, వాటికి మరింత విలువ జోడింపు(జీ.వీ.ఏ)పై ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అమలు చేసి, రసాయనాల వినియోగాన్ని తగ్గించి, మెరుగైన ఉత్పత్తి సాధించేలా శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సెరికల్చర్ సాగు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పశువులకు అవసరమైన దాణా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని, పెండింగ్లో ఉన్న క్యాటిల్ షెడ్స్ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాలు, మాంసం, కోడిగుడ్ల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద పూర్తిస్థాయి ప్రయోజనాలు మత్స్యకారులకు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వరరావు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, నాబార్డ్ డిడిఎం రవికుమార్, జిల్లా సెరికల్చర్ అధికారి సుజన్ కుమార్, ఎల్.డి.ఎం రమేష్, ప్రకృతి సేద్యం డిపిఎం సుభాషిణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

## మత్తు పదార్థాలు తాగినా, విక్రయం, రవాణా చేసినా కఠిన చర్యలు: ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో 19.09.2025 నుంచి ఇప్పటి వరకు ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 6 గంజాయి కేసులలో మొత్తం 25 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండ 9 కిలోల 87 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే 05.09.2025 నుండి ఇప్పటి వరకు రైల్వే మార్గాల ద్వారా గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు, పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించి, నమోదైన 10 కేసులలో 12 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 72 కిలోల 647 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. రైలు ద్వారా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైల్వే మార్గాలు, బస్ స్టాండ్లు, లాడ్జీలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, పార్సిళ్లు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, నిల్వ చేసే లేదా వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. మత్తు పదార్థాల నిర్మూలన ద్వారా ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఎస్పీ తెలిపారు.

# రమా శ్రీనివాస్ పనితీరుకు సీఎం చంద్రబాబు అభినందనలు

**రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఏఎంసీ సేవలకు సీఎం ప్రశంస**

**తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసి యారవ రమా శ్రీనివాస్ భేటీ**

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ సేవలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. రైతు సంక్షేమం దిశగా రమా శ్రీనివాస్ చేపడుతున్న కార్యక్రమాలను సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. కనిగిరి ఏఎంసీ పరిధిలో మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర మెరుగైన వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో ఏఎంసీల పాత్ర కీలకమని ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని రమా శ్రీనివాస్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. నవ్యాంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు చూపుతున్న దూరదృష్టి వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం రైతులకు నూతన ఆశలు నింపుతోందని తెలిపారు. వ్యవసాయం, మార్కెటింగ్ రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు తాము అంకితభావంతో పనిచేస్తామని రమా శ్రీనివాస్ తెలిపారు.



**మొదటి పేజీ తరువాయి** అరుగురిని అదుపులోకి తీసుకున్నారు. దీనిని బట్టి చూస్తే.. జిల్లాలో కోడి పందేలు మొదలయ్యాయని చెప్పడానికి ఈ రెండు సంఘటనలే నిదర్శనం.

జిల్లా ప్రజలకు అతి పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగను అన్ని పండుగల కన్నా ఘనంగా జరుపుకుంటారు. ఎక్కడెక్కడో ఉన్న బంధువులంతా ఒక చోటకు చేరి సంబరాలు చేసుకుంటారు. అయితే, ఇదే పండుగ గోదావరి జిల్లాల్లో కోట్ల రూపాయలతో కోడి పందేలు ఆడతారు. ఆ సంస్కృతి ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తోంది. స్థానికంగా ఉపాధి దొరక్క.. పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళిన కుటుంబాలు ఈ పండుగకు సొంతూర్లకు వస్తారు. ఈ సందర్భంగా కొందరు కోడిపందేలపై ఆసక్తి చూపుతారు. సాధారణంగా సంక్రాంతికి వారం, పది రోజులు ముందు నుంచే కోడి పందేలు మొదలవుతాయి. వీటిపై నిషేధం ఉన్నప్పటికీ ఏటా జరుగుతూనే ఉన్నాయి.

కోడి కాళ్లకు కత్తిని కట్టి వాటిని కదనరంగంలో దించినప్పుడు వారి ముఖాల్లో ఆనందం చూడాలి. ఎంత చూసినా తనవి తీరదు. ఆ హ్యాపీ నెస్ వేరుగా ఉంటుంది. తాను ఏడాది పెంచిన కోడి యుద్ధంలో గెలిచి విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇది సంప్రదాయంగా వస్తున్నదే అయినప్పటికీ అనేక సెంటిమెంట్లు కూడా కోడిపందేల విషయంలో పాటిస్తారు. కోళ్ల యజమానుల నుంచి పందెం వేసేవారు సైతం కోడి పురాణం ప్రకారం పందేలు కాస్తారు. పందేలను కాస్తూ డబ్బులు సంపాదించుకోవాలన్న ప్రయత్నం బరి వద్ద ఉన్న ప్రతి ఒక్కరిలోనూ కనపడుతుంది. కోడికి వేలల్లో ఖర్చు చేశామన్న విషయాన్ని కూడా ఆ సమయంలో మర్చిపోతారు.

### లక్షల్లో పందేలు

# కత్తి కట్టిన పందెం కోడి!





జిల్లాలో కోడి పందేలకు ఒక ప్రత్యేకమైన బరిని ఏర్పాటు చేస్తారు. సంక్రాంతి మూడు రోజుల్లో ఈ బరికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. నేలను చదును చేసి, చుట్టూ తాళ్ళతో ప్రహరీని ఏర్పాటు చేస్తారు. ముందుగా బరికి నైవేద్యంగా నల్లకోడిని బలిస్తారు. పందెంలో రూ.25 వేలు నుంచి లక్ష వరకు పందేలు సాగుతాయి. ఒంగోలు టౌన్, రూరలు, సంతనూతలపాడు, మద్దిపాడు, కనిగిరి, టంగుటూరు, సింగరాయకొండ ప్రాంతాల్లో నిర్వహించే కోడి పందేలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం అవసరమైన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి.

### పందెం కోడికి ప్రత్యేకాహారం

బరిలో దిగే పందెం కోడికి ప్రత్యేకాహారాన్ని అంది స్తారు. గుడ్లు, కైమా, బాదం పిక్కలు, తొండమాంసం వేస్తారు. దీంతో పందెం కోడి బలంగా తయారవుతుంది. వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు వ్యాక్సిన్, ఇతర మందులు కూడా వాడతారు. పందెంలో కోడికి గాయమైతే రక్తం వెంటనే బయటకు రాకుండా ఈ ఆహారాన్ని వాడతారు. పందెం కోడికి ప్రత్యేకమైన శిక్షణ కూడా ఇస్తారు. ఇక పందేలలో కోళ్లకు కత్తులు కట్టి వాటిని పోట్లాటకు దించుతారు. కత్తులు గాయాలతో రక్తాలు కారుతున్నా అవి ఏమాత్రం వెనుకంజ వేయకుండా పోరాడడం సందర్శకులను చూపు తిప్పుకోకుండా చేస్తుంది. ఈ విధంగా పందెం కోళ్లకు శిక్షణనిస్తారు. చివరికి ఈ పందేలలో కొన్ని కోళ్లు కూడా మృతి చెందుతాయి. ప్రజలకు వినోదాన్ని పంచి చివరికి తమ జీవితాలను ముగిస్తాయి.

### చచ్చినా వెయ్యే.. బతికినా వెయ్యే

పందెం కోడి చచ్చినా, బతికినా ఖరీదు వేలల్లోనే ఉంటుంది. పౌరుషానికి పరాకాష్టగా ప్రాణాలకు తెగించి పోరాడే పందెం కోడిపుంజుల్లో వీర మరణం పొందిన పుంజు అంటారు. ఆ కోడి మాంసం అన్నమాట వింటేనే నోట్లో లాలాజలం ఊరుతుంది. పందెం కోళ్ళ మాంసంలో ఒక్క కొవ్వులే కాకుండా అత్యంత రుచిగా ఉండటంతో ఎక్కువమంది ఈ మాంసం తినాలని ఉబలాటపడతారు. అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ప్రయోజనం పొందాలనుకునేవారు వారికోసం ఎంతైనా రేటు పెట్టి ఈ మాంసాన్ని కొని పెద్ద పండుగ కానుకగా సమర్పించుకుంటున్నారు. పందెంలో పుంజుల కాళ్లకు కత్తులు కట్టే వాళ్ళ కన్నా, కోస మాంసాన్ని ముక్కలుముక్కలుగా నరికి కూర వండుకోవడానికి అణువుగా ముక్కలు కొట్టే వాళ్లకే సంపాదన ఎక్కువంటే అతిశ యోక్తి కాదు. ప్రత్యేక పెంపకం వల్ల పందెం కోళ్లకు నెలల తరబడి బాదం, పిస్తా, జీడిపప్పు వంటి బలవర్ధకమైన ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయిస్తారు. ఈ పెంపకం వల్ల పుంజులు ఎక్కడ కొవ్వు లేకుండా కండతీరి బలముగా తయారవుతాయి. వీటి మాంసంతో పాటు ఎముకలను మాంసాహార ప్రియులు ఇష్టంగా తింటారు.

### పుంజుల్లో రకాలు

కోడి పుంజుల్లో అనేక రకాల జాతులున్నాయి. అయితే ప్రధానంగా 17 రకాల జాతులను మేలు జాతులుగా పందెం కోళ్లుగా పరిగణిస్తారు. డేగ, నెమలి, నల్ల నెమలి, కేతువ, నేతువ, పర్ల, పెట్టమారు, మైలా, రసంగి, కోక్కిరాయి. కాకి, పచ్చకాకి, తెల్లపర్ల, కౌజు, సరళ ఇటువంటి రకాలను మేలైన జాతి పుంజులుగా పరిగణించి పెంచుతారు. ఈ పందెం కోళ్ళల్లో నెమలి, కాకి, డేగ జాతులే నెంబర్ వన్ కోళ్ళుగా పెర్కొంటారు.

### పోలీసులు వస్తే వెంటనే సమాచారం

కోళ్ళ పందేల నిర్వాహకులు పోలీసులకు పట్టుబడకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పందెం వేసే ప్రాంతాలను తరచూ మారుస్తుంటారు. పందేనికి కొద్ది సమయం ముందు ఆ సమాచారాన్ని పందెం రాయుళ్లకు ఇస్తున్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా ఒక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నారు. అందుకోసం ప్రత్యేకంగా కొందరు వ్యక్తులను నియమించుకుంటున్నారు. పందెం వేసే ప్రాంతానికి చేరుకునే అన్ని మార్గాల్లో వీరిని ఉంచుతారు. అందు కోసం వారికి కొంత సొమ్ము చెల్లిస్తున్నారు. పోలీసులు వస్తున్నట్లు తెలిస్తే వెంటనే కాపలా ఉన్న వ్యక్తులు నిర్వాహకులకు సెల్ ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నారు. దీంతో పందెం రాయుళ్ళు సులువుగా తప్పించుకుంటున్నారు.

# ప్రభుత్వ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి పౌరుని కర్తవ్యమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రవి చంద్ర మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయడం మోసపూరిత ప్రకటనలపై అప్రమత్తంగా ఉండడం ద్వారా మాత్రమే వినియోగదారులుగా మన హక్కులను కాపాడుకోగలమని ఆయన అన్నారు. వాణిజ్య విభాగం అధిపతి మట్టా బుజ్జిబాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారుల హక్కులు ఫిర్యాదుల పరిష్కార విధానాలపై విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, మోసపూరిత ప్రకటనలు, వస్తువులు, సేవలలో లోపాలు ఫిర్యాదు లు చేసే విధానం గూర్చి బాధ్యతలపై సవివరంగా వివరించారు. విద్యార్థులకు వినియోగదారుల అవగాహనపై ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించగా, వీటిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఆన్లైన్ ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ విభాగం అధిపతి డాక్టర్ యం.దాసు, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ పి.మురళి, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ వెంకట బాల జ్యోతి, బీకాం, బియస్సీ బిఏ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి యాప్‌పై అవగాహన: ఏఎస్సై టి.శివకుమారి

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కుంకలమర్రు లోని జడ్పీహెచ్ సి పాఠశాలలో కుంకలమర్రు గ్రామంలో మంగళవారం సబ్ డివిజన్ శక్తి టీం మహిళా ఏఎస్సై టి. శివకుమారి పోలీస్ శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, ఆడపిల్లలు అత్యవసర పరిస్థితుల్లో ఎస్ ఓ ఎస్ నొక్కి ఎలా సహాయం పొందాలో ప్రాక్టికల్‌గా చూపించారు. గుడ్ టచ్-బాడ్ టచ్, మహిళలు, పిల్లల రక్షణ కోసం ముఖ్య టోల్ ఫ్రీ నంబర్ల (112, 181, 1091, 1930, 1098, 1972) ఉపయోగాలను వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సలహాలను ఆసక్తిగా అభినందించారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ , డీఎస్పీ ఎండి మోయిన్ ఆదేశాలతో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.



## మసీదు సెంటర్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కోసం వినతి

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల పట్టణంలోని మసీదు సెంటర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని మంగళవారం చీరాల ముస్లిం కమిటీ సభ్యులు మున్సిపాలిటీ చైర్మన్ మించాల సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ బాషా, షేక్ బాజీషరీఫ్ తదితరులు పాల్గొని, స్థానిక ప్రజల భద్రత దృష్ట్యా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు అత్యవసరమని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. మసీదు పరిసర ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు, వృద్ధులు, మహిళలు అధికంగా రాకపోకలు సాగిస్తుండటంతో వాహనాల వేగ నియంత్రణ అవసరమని వివరించారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సాంబశివరావు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ముస్లిం కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమి బాలికల జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని శ్రీ గౌతమి గర్ల్ జూనియర్ కాలేజ్ లో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గీత సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళి ముఖ్య అతిథిగా, ప్యానెల్ మెంబర్ నేరెళ్ళ భాగ్యలక్ష్మి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కాలేజ్ ప్రిన్సిపాల్ టీ. రవీంద్రబాబు మాట్లాడుతూ, నూతన విద్యార్థినులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.వి. మాస్టారు, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కె. వెంకట్రావు, ఎన్.వి. శ్యామ్ ప్రసాద్, కె. శ్రీనివాసరావు, సి. హెచ్. వరప్రసాద్, ఎం. శ్రీనివాసరావు ,వి. శ్రీనివాసరావు, డి. రాజేంద్ర వంటి కాలేజ్ డైరెక్టర్లు విద్యార్థినులను ప్రోత్సహించారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



## మండల సమైక్య కార్యాలయంలో సెమీ క్రిస్మస్

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం ఏపిఎం మోహన్ రావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు ఏసుక్రీస్తు దైవ సందేశాన్ని అందించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ , ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు సీసీలు, వివోఏలు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ కారణమైన విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలోని బ్రహ్మంగారి మఠం ఎదురువీధిలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, మూడు ఫేజ్ విద్యుత్ లైన్లతో ఆధునీకరణ పనులు పూర్తిచేశారు. ఈ పనుల వల్ల గ్రామస్తులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు పూర్తిగా తొలగిపోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల విద్యుత్ సమస్యల వేతలను తీర్చిన చీరాల శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్యకు పందిళ్లపల్లి ప్రజానీకం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్.కే. నాయుడు, చెరుకూరి లోకేష్ కుమార్, గంటా సూర్య తేజ, మెట్టు శశాంక్ నాయుడు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొండయ్య కృషి అభినందనీయమని పేర్కొన్నారు.



## మహిళలపై దాడులను అరికట్టాలి: షేక్ జిలాని

చీరాల, మేజర్‌న్యూస్: మహిళలపై జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి వాటిని వెంటనే అరికట్టాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. ఇటీవల మంగళగిరిలో ఓ మహిళపై జరిగిన దాడిని ఖండిస్తూ.. చీరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ మహిళలకు ఇంకా రక్షణ కల్పించలేకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. స్త్రీని ఎంత పవిత్రంగా భావించే భారతదేశంలో.. అదే స్త్రీపై అఘాయిత్యాలు, దాడులకు పాల్పడడం దుర్మార్గమైన సంఘటనలు అన్నారు. ఇటువంటి ఘటనపై ప్రభుత్వాలు దృష్టి పెట్టి మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షబీర్, రహమాన్, అలీ, జయరావ్, ఉమామోహన్ పాల్గొన్నారు.



## పట్టణంలో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

చీరాల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వాన స్థితిలో చేరిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హయ్యర్‌పేట ప్రాంతంలో డ్రైనేజీలు చెత్తతో నిండిపోయి మురుగునీరు సరిగా పారడం లేదని వారు తెలిపారు. డ్రైనేజీలలో నిలిచిన మురుగునీటి కారణంగా పరిసర ప్రాంతంలో తీవ్రమైన దుర్గంధం వ్యాప్తి చెందుతూ, దోమలు పెరగడం, జ్వరాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సమీపిస్తోన్న సమయంలో ఇళ్ల వద్ద ప్రార్థనలు కూడా దుర్గంధం కారణంగా ముమ్మరం అవ్వలేదని వారు వాపోయారు. ప్రజలు మున్సిపల్ అధికారులను ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలేమి తీసుకోలేదని పేర్కొన్నారు. హయ్యర్‌పేట వాసులు డ్రైనేజీ శుభ్రపరిచి, శాశ్వత పరిష్కారం చూపాలని తక్షణమే డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ఏపీఎం అంజిబాబు అధ్యక్షత వహించారు. మాస్టర్ ట్రైనర్ భారతి ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను వివరిస్తూ, వాతావరణం-ఆరోగ్య సమస్యలకు రసాయన వ్యవసాయమే కారణమని తెలిపారు. మహిళా సంఘాలు ముందుగా కిచెన్ గార్డెన్లతో ప్రారంభించి పొలాల్లో ప్రకృతి విధానాలు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ఏవో సరిత, వ్యవసాయ అధికారులు మున్నంగి జస్వంత్ ఇత్రా, గోపి, వినయ్, సౌజన్య, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పవల్లి, సీసీలు విజయలక్ష్మి, అనురాధ, చిన్నారావు, మండల సమాఖ్య అధ్యక్షులు, గ్రామ సంఘ ఓబీలు, వివోఏలు, ప్రకృతి వ్యవసాయ క్యాడర్ పాల్గొన్నారు.

## అంధులకు దుస్తులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని 7గురు అంధులకు వైఎస్సార్ సీపి ప్రకాశం జిల్లా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పలుకూరి భాస్కర్ మంగళ వారం బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపి నాయకులు బొట్టు శ్రీనివాసులు ఉన్నారు.

## ఆదిపూడి సచివాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కారంచేడు, మేజర్ న్యూస్: కారంచేడు మండలం ఆదిపూడి సచివాలయంలో మంగళ వారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఎల్.కే. కృష్ణ కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్వో నాగరాజు మాట్లాడుతూ యేసుప్రభు చూపిన మార్గంలో ప్రేమ, దయ, జాలితో ప్రతి ఒక్కరూ మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, రెవిన్యూ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.




## రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించి అరెస్ట్ చేయాలి: జూలియన్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలోని దళిత మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ మంగళవారం మీడియాకు తెలిపారు, రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.జూలియన్ ప్రకారం, మాల జాతి ఉద్యోగులు, అధికారులు వివక్షకు గురవుతున్నారని, మాలలపై ద్వేషంతో ప్రభుత్వం ఐపీఎస్ అధికారులు సంజయ్‌ను అరెస్ట్ చేసి, సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.అయితే, రాష్ట్రంలో మాదిగల సంక్షేమం నిర్లక్ష్యం అవుతోందని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం, సబ్సిడీ రుణాలు ఇవ్వక పోవడం, కొత్త కళాశాలలు ఏర్పాటు చేయకపోవడం వంటి సమస్యలను కూడా జూలియన్ గుర్తు చేశారు.అంతేకాక, జూలియన్ ఐపీఎస్ అధికారుల సంజయ్, సునీల్ కుమార్‌లకు వెంటనే తగిన పోస్టింగ్‌లు ఇవ్వాలని, రఘురామ కృష్ణంరాజును పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లెల బుల్లి బాబు, మేరిగ రమేష్, సలగల కెనడీ పాల్గొన్నారు.




## దుద్దుకూరు, గంగవరంలో పొలం పిలుస్తోంది

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరు, గంగవరం రైతు భరోసా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి రైతులను ఉద్దేశించి ఎండు తెగులు, మొదలు కుళ్ళు తెగులు, వేరు కుళ్ళు తెగులు గురించి అవగాహన కల్పించారు. ఈ మూడు రకాల కుళ్లలను నివారించుటకు ఎకరా పొలంలో 1/2 కేజీ సాఫ్ తెగులు మందును 100 లీటర్ల నీటిలో కలుపుకొని ఒక ఎకరం పైరు పై పిచికారీ చేయాలని సూచించారు. జొన్న, శనగ పరులను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేష్, రైతులు చింపురయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రేమ, దయ ,కరుణ ,క్షమా గుణాలు ఆచరించాలని క్రీస్తు బోధనలు అనుసరించాలని మండల విద్యాశాఖ అధికారులు ఆర్ శోభాచంద్, జి. శేష గోపాలం లు అన్నారు. నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ ఎం పి.పి.ఎస్ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిరువురిని పూలదండలతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పాపయ్య, ఉపా ధ్యా యులు దబ్బకూటి హరిబాబు, హరి పున్నీ స్వా, మండల అకాడమీ మానిటరింగ్ ఫోరం టీం సభ్యులు, సి ఆర్ పి సులోచన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బ్యాంక్ లో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించిన యెడల మరల కొత్త రుణాలు పొందే అవకాశం ఉందని నిజాంపట్నం స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర కుమార్ తెలియజేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజాంపట్నం స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు చరణ్ సింగ్ జన్మదిన సంబరం సందర్భంగా ఈనెల 8వ తేదీ నుండి 23వ తేదీ వరకు జన్మదిన సంబరాలలో భాగంగా ఈరోజు మనమందరం ఆయనను గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దు కౌలుదారి చట్టం




అమలులోకి వచ్చిందన్నారు. రైతులకు బ్యాంకు రుణం అందించే విధానం ప్రవేశపెట్టిందన్నారు. రైతుల గురించి వ్యవసాయ రంగంలో అంతగా ఆలోచించిన వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలను గుర్తుగా ప్రభుత్వం చరణ్ సింగ్ దినోత్సవం జాతీయ దినోత్సవం గా ప్రకటించిన అన్నారు. మరో ముఖ్య అతిథి మండల వ్యయ అధికారి చుక్కా విజయరాజు మాట్లాడుతూ ప్రతిఏటా డిసెంబర్ నెలలో రైతుల సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన ప్రభుత్వము నుండి రైతులకు వచ్చే యంత్రాలు, లోన్లు, పంటల బీమా పథకాలు రైతులకు అందేలా చూడవలసిన బాధ్యత వ్యవసాయ శాఖపై ఉందని రైతులు వ్యవసాయ పద్ధతులు తో పండించిన యెడల మంచి దిగుబడులు సాధించవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు సాధించిన రైతులను సత్కరించి గిఫ్ట్ అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మిట్టపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందస్తుగా మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలో యస్సీ కుటుంబాల మధ్య సెమీక్రిస్మస్ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పంచాయతీ ప్రముఖులు షేక్ బుజ్జి(సర్పంచ్), గోను చంద్రశేఖరరెడ్డి, మతపెద్దలు పలువురు క్రైస్తవ సోదరుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ముందస్తు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి గోను చంద్రశేఖరరెడ్డి (బ్రదర్స్) పలువురికి చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను క్రైస్తవసో దరులు ఆనందంగా జరుపుకోవాలని అదే విధంగా



యేసుప్రభువు ఆశీస్సులు ప్రతిఒక్కరికి కలిగి ఉండాలని సెమీక్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉన్నట్లు తెలిపి ప్రతిఒక్కరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, జి.చంద్రశేఖరరెడ్డి, గోను రాజశేఖర్, బంగారయ్య, యన్.రాజారత్నం, బలభద్ర జాన్ బాబు, పి.మోషే, కె.నరసయ్య, ఏలీయా, స్థానిక క్రైస్తవ సోదరులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## యువత పుస్తకాలు చదవడంపై మొగ్గు చూపాలి


దర్శి, మేజర్‌న్యూస్: యువత పుస్తకాలు చదవడంపై ఆసక్తి చూపాలని దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కోరారు. అఖిల భారతీయ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రచురించబడుతున్న యువజన మాసపత్రికను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత రీల్స్ చూస్తూ కాలం గడుపుతున్నారని పుస్తకాలు చదవడంపై ఆసక్తి తగ్గిపోయి సమాజం గురించి తెలుసుకోవడంలో వెనకబడుతున్నారని తెలిపారు. ఏఐవైఎఫ్ ప్రచురిస్తున్న యువజన మాసపత్రికలో అనేక విషయాలు పొందుపరిచారని ఉద్యోగం నోటిఫికేషన్లు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలు, జాతీయ పరిణామాలు క్లుప్తంగా



ఉన్నాయని తెలిపారు. ఇటువంటి పుస్తకాలను ప్రచురిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులను అభినందించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోనై తప్పుదోవ పడుతూ చదువుపై ఆసక్తి తగ్గిపోయి సమాజం గురించి ఆలోచించడమే మరిచిపోయారని అన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆర్.కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ పాల్గొన్నారు.

## పాలేటిపాడులో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు శనగ పంట ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో ఎన్రోల్మెంట్ చేసుకొని ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. నేటి యాజ మాన్యంలో భాగంగా డీప్, స్టిక్కర్లను పైన అవ గాహన కల్పించడం జరుగుతుందన్నారు. శనగ పంట



పురుగు యాజమాన్యంలో భాగంగా తీసుకోవాల్సిన పదార్థాలను వాటిని పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జయలక్ష్మమ్మ పాల్గొన్నారు.



## శక్తి యాప్, డ్రగ్స్, పోక్సోపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపీఎస్ ఆదేశాలు, చీరాల డీఎస్పీ సూచనల మేరకు వేటపాలెం ఎస్సై పి. జనార్దన్ ఆధ్వర్యంలో శక్తి టీం ఊటుకూరి సుబ్బయ్యపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. శక్తి టీం ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కే. సుబ్బారావు విద్యార్థులు, బాలికలు, యువత భద్రతకు శక్తి యాప్ వినియోగం, మాదకద్రవ్యాల ప్రమాదాలు, 'డ్రగ్స్ వద్దు బ్రో' ప్రచారం, పోక్సో చట్టంపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఎంత ఉపయోగకరమో తెలియజేశారు. డ్రగ్స్ వినియోగం చదువు, ఆరోగ్యం, భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. వేటపాలెంలో డ్రగ్స్‌పై నిఘా పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. ఉమామహేశ్వరరావు, పి. అనిల్ చంద్రశేఖరగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.




## చాకిచర్లలో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల రైతు సేవా కేంద్రం పరి ధిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి. విజయకుమార్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు వల్ల ప్రభుత్వం వారు ప్రకటించే అన్ని సబ్సిడీలు వినియోగిం చుకొనుటకు అవకాశం ఉంటుందని, మద్దతు ధర దా న్యం కొనుగోలు,వడ్డీ లేని పంట రుణాలు,పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ చేసిన రైతులకు భీమా వర్తింపు జరుగుతుందని, పంట నమోదు కావలసిన రైతులు తమ పొలం పాసుబుక్, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకొని ఆయా గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని చెప్పారు.ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద వరి పంట ఎకరాకు 168 చెల్లించినచో భీమా క్రింద 42000 పొందవచ్చునని, తక్కువ ప్రీమియం తో వర్షాలు, తఫానులు, ఇతర ప్రకృతి వైపరీత్యముల నుండి పంటకు నష్టం జరిగిన రైతు నష్ట పోకుండా భీమా సౌకర్యం రైతుకు అందగా ఉంటుందని, వరి పంటకు సంభందించి భీమా డిసెంబర్ 31 లోపు రైతులందరూ సద్వినియోగ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్ ఏ.స్వర్ణ, రైతులు పాల్గొన్నారు.

## బాల్ వివాహ రహిత భారత్‌పై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్టు దర్శి నందు సిడిపిఓ ఆర్.పరిమళ ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల స్కూల్ నందు బాల్య వివాహరహిత భారత్ 100 రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఆర్.పరిమళ మాట్లాడుతూ బాల్య వివాహం




చేసుకోవడం వల్ల జరుగు నష్టాలు గురించి బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై తీసుకునే చట్టపరమైన శిక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్‌కు తెలియజేయాలని తెలిపారు. బాలికల చేత బాల్య వివాహరహిత భారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేజీబీవీ ప్రిన్సిపాల్ వై.అనిత, జీఎంఎస్ కే శ్రావణి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేమ, కరుణ, శాంతికి నిలువుటద్దం క్రీస్తు సందేశం



బాపట్ల మేజర్‌న్యూస్: ప్రేమ, సహనం, సోదరభావమే క్రైస్తవ మతం యొక్క పరమార్థమని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. సోమవారం రాత్రి బాపట్ల పట్టణంలోని టీచర్స్ కాలనీలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రైస్తవ మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యేసుక్రీస్తు బోధనలు కేవలం ఒక మతానికి పరిమితం కాదని, అవి ప్రపంచ శాంతికి మార్గదర్శకాలని" కొనియాడారు. సమాజంలో వెనుకబడిన, పేద వర్గాల పట్ల క్రీస్తు చూపిన ప్రేమను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.క్రైస్తవ సంక్షేమంపై హామీ: నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా చర్చిల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. బావుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజశేఖర్ బాబు అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ఇలాంటి సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రైస్తవ సంఘ పెద్దలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ వాసులతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి క్రైస్తవ సోదరులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాడిన క్రిస్టస్ గీతాలు మరియు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో పాటు, పట్టణ ప్రముఖులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. చివరగా ఎమ్మెల్యే స్వయంగా చిన్నారులకు బహుమతులు పంపిణీ చేసి వారితో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమం బాపట్ల పట్టణంలో పండుగ వాతావరణాన్ని నింపింది.

# మద్దిపాడు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల



బాపట్ల జిల్లా పరిధిలోని మేదరమెట్ల, జె. పంగులూరు, మార్టూరు పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఉన్న గ్రామాల ప్రజలు ద్విచక్ర వాహనాల తో జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. వార్షిక తనిఖీల భాగంగా అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలోని మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు ఏ విధంగా జరుగుతోందో ఆరాతీసి సంబంధిత కేసు ఫైళ్లను పరిశీలించారు. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత కోర్టుల్లో అభియోగపత్రం దాఖలు చెయ్యాలన్నారు. జాతీయ రహదారులపై ఇతర ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చెయ్యాలని తెలిపారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమై శాఖాపరంగా వారికి ఉన్న సమస్యలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ను ప్రధానంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ యొక్క ఆవశ్యకత పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. వాహనాల రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండి. మొయిన్, అద్దంకి రూరల్ సర్కిల్ సీఐ మల్లికార్జున, మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## జనార్దనస్వామికి ధనుర్మాస పూజలు

కర్లపాలెం మేజర్ న్యూస్.కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ జనార్దనస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత కార్యక్రమంలో అర్చకస్వామి బృందావనం శ్రీనివాసా చార్యులు తిరుప్పావై 7 వ పాశుర పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై, హనుమాన్ చాలీసా పారాయణం ఆండాళ్ గోష్ఠి వారిచే నిర్వహిం చారు.శ్రీ జనార్దనస్వామికి సహస్రనామ పారాయణం చేశారు.

## హిమగిరి ఐస్ ఇండస్ట్రీస్ బోరువాటను సీజ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో అద్దరోడ్డు వద్ద హిమగిరి ఐస్ ఇండస్ట్రీలో అనాధికారికంగా బోరు వాటరు అధికంగా వాడుతున్నట్లు తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతాయని మందు జాగ్రత్త కోసం తాసిల్దార్ మంగళవారం ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు. ఇక్కడ ఐస్ అధికంగా అమ్మకాలు చేపట్టడం గమనించి దీనికి అధికంగా బోర్ల నుంచి నీటి ద్వారా ఈ వ్యాపారం చేస్తున్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. ఈ బోరుకు ఎటువంటి అనుమతులు లేవని అనుమతులు తెచ్చుకునే వరకు బోరు చుట్టూ ఉన్న విద్యుత్ కలెక్షను తొలగించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మళ్లీ గాని విద్యుత్ కనెక్షన్ పెట్టి బోరు నుంచి వాటను వాడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు హెచ్చరించారు. వీరి వెంట బోర్ వాటర్ అధికారులు సురేష్, ఆరే.ప్రసన్నలక్ష్మి, వీఆర్వో రామారావు పాల్గొన్నారు.

# స్వయంగా తయారు చేస్తే విద్యార్థులు పరిజ్ఞానం





రేపల్లె మేజర్‌న్యూస్:విద్యార్థులు చదవడం ద్వారా చూడడం ద్వారా నేర్చుకునే దానికన్నా వారి స్వయంగా చేయడం ద్వారా ఎక్కువ విషయాలను గ్రహిస్తారని డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కుర్రా అవర్ణ తెలిపారు. మంగళ వారం స్థానిక డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో సస్టైనబుల్ డెవలప్మెంటల్ గోల్ ధ్యేయంగా లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్ 2.0 అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ అవర్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంతో ఉపయోగ కరంగా మారుతాయని తెలియజేశారు. పిల్లలు వారు విజ్ఞాన సంబంధమైన విషయాలను స్వయంగా చేయడం ద్వారా నేర్చుకోవడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు రకరకాల ప్రాజెక్టులను ప్రజెంట్ చేశారు. ఫైర్‌లెస్ కుకింగ్ (నిప్పు లేని వంటలతో) మొదలుకొని సూర్యచంద్ర గ్రహణాలు, భూభ్రమణం, పరిభ్రమణం, సీజనల్ క్లోత్స్, ప్రమాదం జరిగితే చేయవలసిన ఫస్ట్ ఎయిడ్, వాతావరణం లోని వివిధ ఆవరణలు, ట్రాఫిక్ సిగ్నల్స్, సేఫ్టీ రూల్స్ ఆఫ్ అండ్ క్రాఫ్ట్ కబడ్డీ, వాలీబాల్ వంటి ఆటలు ఆడడం వలన శరీరానికి చేకూరే లాభాలు యోగాసనాలు వినియోగదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు, తెలుసుకోవలసిన విషయాలు లాంగ్వేజ్ గ్రామర్ టాపిక్స్ ఈజీ లెర్నింగ్ వంటి అనేక విషయాల గురించి విద్యార్థులు వారు నేర్చుకున్న పరిజ్ఞానాన్ని వివిధ రకాలైన ప్రాజెక్ట్స్ రూపంలో ప్రదర్శించారు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సేవా భావం కలిగి ఉంటమే క్రిస్మస్: ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు

చీరాల, మేజర్‌న్యూస్: సాటి వారి పట్ల సేవా భావం కలిగి ఉండి ప్రేమ, జాలి, దయ చూపి వారికి సాయం అందించటమే నిజమైన క్రిస్టస్ పండుగ అని ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు తహసీల్దార్ గోపి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ గోపీకృష్ణ మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరనీయం అన్నారు.ఆ రీతిగా ప్రతి ఒక్కరు విధి నిర్వహణ ఒకరి పట్ల ఒకరు ఐక్యత, ప్రేమ కలిగి ఉంటూ స్నేహపూర్వ వాతావరణంలో ప్రజలకు సేవలు అందించాలి అన్నారు. ఉద్యోగులు అందరు కలసి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవటం ఆనందంగా ఉంది. అన్నారు ముందుగా పాస్టర్ పి ఇమ్మనియేల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాక్యోపదేశం చేశారు. అనంతరం అందరికి బైబిల్ పంపిణీ చేశారు.అదే విధంగా కేక్ కటింగ్ నిర్వహించి క్యాండిల్ సర్వీస్ చేస్తూ ఉద్యోగులకు,ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులు డి కృష్ణారెడ్డి, సెక్రటరీ రిజ్వానా, ఆర్ ఐ శేఖర్, వీఆర్వో లు అశోక్,పలువురు పాల్గొన్నారు.



## మంత్రి స్వామితో ఎమ్మెల్యే కొండయ్య భేటీ

చీరాల, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయస్వామిను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఏపీ సెక్రటేరియట్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పేదలు, బలహీన వర్గాలకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాలకొండయ్య మంత్రిని కోరారు.ఈ నేపథ్యంలో పలు అంశాల పై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సానుకులంగా స్పందించినట్లు తెలిసింది.



## పోలీస్ స్టేషన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఎస్సై జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో పోలీసులకు స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్, ట్రైనింగ్ ఎస్సై జగజీవన్ రావు, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం పండుగ వాతావరణంతో సందడిగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని సూర్యలంక రోడ్డులో చింతా వారి పాలెం రోడ్డు ఎదురుగా నిలిపి ఉన్న ఇసుక లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ లుక్కా శ్రీనువాస వరప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు.ముత్యయ్యపాలెం గ్రామానికి చెందిన లుక్కా శ్రీనువాస వరప్రసాద్ ఆర్మీ జవానుగా సేవలందించి పదవీ విరమణ అనంతరం స్వగ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మాదిగ జాతికి దక్కిన గౌరవం

### పిల్లిమాణిక్యరావును సన్మానించిన సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావును మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో, ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందరరేగా మాణిక్యరావుకు రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందమూరి ఎన్టీ రామారావు విగ్రహం ఎదుట పిల్లి మాణిక్యరావు చేత కేక్ కట్ చేయించి ఆయనకు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలకు రాజకీయంగా గుర్తింపు కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్‌కుమార్, డొక్కా శ్రీనివాసరావు, తేళ్ల జయరాజ్, బండారు సురేష్, పొగడ్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 26న కూరగాయల మార్కెట్లో షాపులకు వేలం

### మున్సిపల్ కమిషనర్ బై.రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీమతి మాజేటి సువర్చలాదేవి మెమోరియల్ కూరగాయల మార్కెట్ నందు షాప్ రూమ్ నెంబర్ 6 (జనరల్), 7 (ఎస్.సి.), మరియు 10 (జనరల్ )లకు తేది 1-2026 నుండి 31-12-2028 వరకు 3 సంవత్సరముల కాలమునకు లీజునుకు కేటాయించుటకు 26వ తేది సాయంత్రం 3:30 గంటలకు, మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలం వేయడం జరుగుతుంది, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ-పంట నమోదు ప్రతి రైతుకు తప్పనిసరి

పొదిలి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ విస్తరణ అధికారి కె. అరుంధతి మాట్లాడుతూ, రబీ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను విధిగా ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే రాయితీలు, పంట బీమా మరియు మద్దతు ధరకు పంట విక్రయించుకోవడానికి ఈ-పంట నమోదే ప్రామాణికమని స్పష్టం చేశారు. అనంతరం కంది పంటలో సస్యరక్షణ చర్యలు మరియు బెట్ట పరిస్థితుల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల



# బాల కార్మిక నిర్మూలనకు భాగస్వాములు కావాలి

### బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ రామాంజనేయులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాల కార్మిక నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలని బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ రామాంజనేయులు పేర్కొన్నారు. బాల కార్మికులు నిర్మూలనకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా డిస్టిక్ టాస్క్ ఫోర్స్ వారి సహకారంతో రెస్క్యూ ఆపరేషన్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ డ్రైవ్‌లో భాగంగా 16 డిసెంబర్ నుండి 22 డిసెంబర్ వరకు జిల్లాలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వారి సూచనతో చైల్డ్ లేబర్ యాక్ట్ 1986 పి,ఆర్ ప్రకారం వివిధ ప్రాంతాల్లో జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషన్ వారు స్పెషల్ చైల్డ్ లేబర్ డ్రైవ్‌ను లైన్ డిపార్ట్మెంట్ (పోలీస్, డీసీపీయూ, ఐసీడిఎస్, ఎన్‌జిఓ) వారి సహకారంతో జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అందులో ఒంగోలు, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, కంభం, అద్దంకి మొదలగు ప్రాంతాలలో చైల్డ్ లేబర్ డ్రైవ్ ఏరియాలో నిర్వహించగా ఒక్క ఒంగోలులోని ఏఎల్‌వో-2 నుండి గుర్తించబడిన 4 గురు చైల్డ్ లేబర్‌ని పట్టుకోవడం జరిగింది. అందులో వినాయకుడి గుడి బైక్ మెకానిక్ షాపు, గాంధీరోడ్డు ప్లాస్టిక్ షాపు, ఆటో మెకానిక్ గుంటూరు రోడ్డు షాపు, ఎలక్ట్రికల్ షాపు ఒంగోలులో పట్టుబడిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. పిల్లలకు, వారి తల్లిదండ్రులకి సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ వేము రామాంజనేయులు కౌన్సిలింగ్, జేజే యాక్ట్ ఆవశ్యకతను, రైట్‌టు ఎడ్యుకేషన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి మెంబర్స్, సార్ట్స్ ఎన్జీవో సుమన్, సుష్మ, డిసిపియు ఫిమేల్ వర్కర్ సమాధానం పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది రైతు బాటలో వ్యవసాయ శాఖ




పిసిపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని వెంగళయపల్లి, మెట్లవారి పల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నేరుగా పొలంలోనే మార్గదర్శనం చేసే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్.రంగాకృష్ణ పాల్గొని రైతులకు మినుము, వరి పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. రబీ సీజన్‌లో పంటలను నష్టాల నుంచి కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు ప్రక్రియ కొనసాగుతోందని రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట నమోదు చేయడం వల్ల రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి, నష్టపరిహారం, బీమా వంటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు. రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో సరిపడా నిల్వ ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన ఎరువులను స్థానిక రైతు సేవా కేంద్రాల నుంచే పొందవచ్చు అన్నారు. సూక్ష్మ సేద్యం పథకం (ఏపీఎంపీఐపీ) ద్వారా డ్రిప్పు, స్ప్రింక్లర్ పైపులను సబ్సిడీపై పొందాలనుకునే రైతులు తమ గ్రామానికి చెందిన రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు మార్గం అనుసరనీయమైందని ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని నడవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దర్శి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా డా.కడియాల లలిత్ సొంత నిధులతో మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ ఇత్తడి సునీత, దినకర్, కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు, టిడిపి నాయకులు సంగా తిరుపతి రావు, కనకం శ్రీను, సానే సుబ్బయ్య, కె.శ్రీను, వాసు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సిద్ధార్ధ హైస్కూలులో సెమీ క్రిస్మస్ వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ముటుకుల సిద్దార్థ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి. డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకారాలతో కళకళలాడింది. విద్యార్థులు తయారు చేసిన క్రిస్మస్ స్టార్‌లు, పేపర్‌క్రాఫ్ట్ అలంకారాలు పాఠశాల ఆవరణకు ప్రత్యేక అందాన్ని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ పాటలకు వినోదాత్మక యాక్షన్ డ్యాన్సులు చేస్తూ అలరించారు. పాస్టర్ విజయ్ కుమార్ క్రిస్మస్ సందేశం అందిస్తూ క్రీస్తు జన్మదినం సేవా భావం, ప్రేమ, దయ వంటి విలువలను ప్రతిఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. పిల్లలలో మంచితనం, పరస్పర సహకారం పెంపొందేలా సందేశాన్ని అందించారు. తరువాత ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు



కేక్ కట్ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాలలో పాటలతో కార్యక్రమానికి మరింత పండుగ హంగులు చేకూర్చింది. వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాల మొత్తం క్రిస్మస్ సందడితో మార్మోగింది.



## ఫుడ్ సేఫ్టీ అధికారులపై వినియోగదారుల సంఘం ఆగ్రహం

పొదిలి, మేజర్‌న్యూస్: తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వినియోగదారుల హక్కుల దినోత్సవ సమావేశం వాడివేడిగా జరిగింది. ఆహార భద్రతా అధికారుల పనితీరుపై వినియోగదారుల సంఘం సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారులు ఆటలాడుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం సభ్యులు చౌదరి మాట్లాడుతూ పొదిలిలో కల్తీ వ్యాపారాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని, అధికారులు కనీసం నెలకు ఒక్కసారైనా తనిఖీలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. మార్కెట్‌లో విచ్చలవిడిగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నా అధికారులు కళ్ళు మూసుకుని ఉన్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారి స్పందిస్తూతాము క్రమంతప్పకుండా తనిఖీలు చేస్తున్నామని వివరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

## బాలికల హాస్టల్‌లో 170 మంది విద్యార్థినిలకు స్వెట్టరులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రణాళికాబద్ధంగా, ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా రిజిస్టారర్ బాలాంజనేయులు, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, స్థానిక సబ్ రిజిస్టారర్ ఎం మురళిబాబు పేర్కొన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు సబ్ రిజిస్టర్ మురళి ఆధ్వర్యంలో స్వెట్టర్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వాళ్ళు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. హాస్టల్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సందర్భంగా వసతి గృహం అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక సబ్ రిజిస్టార్‌ను జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, జిల్లా రిజిస్టార్ బాలాంజనేయులు అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు వసతిగృహంలో అందుతున్న వసతులను, మరుగుదొడ్లను, వంటగదిని పరిశీలించారు. కార్యక్రమంలో వార్డెన్ అరుణ, సబ్ రిజిస్టర్ రైటర్ మందపాటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజలలో మారం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలం కె. అగ్రహారంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ధనుర్మాస కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటేష్, రవి రామానుజచార్యులు, దామోదర్ రావు, హరి, రాంబాబు, శీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

